## జాతీయ ఉపాధి హామీ పథకంలో కొత్త పనులను ప్రారంభించిన కూనవరం సర్పంచ్ హేమంత్ గాంధీ



**కూనవరం నవభూమి :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయితీ రాజ్ శాఖ మంత్రి గా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని గడచిన సంవత్సర కాలంలో మరో మెట్టు ఎక్కించారు. ఉపాధి శ్రామికులకు పనికి తగిన వేతనం 307, ఫారం పండ్లు, మట్టి రోడ్లు, అనేక రకాలైన పనులను అనుసంధానం చేసి ఉపాధి సులభతరం చేసి కార్మికులకు పని అందించారు. దీనిలో భాగంగా కూటమి ప్రభుత్వం గెలిచి సంవత్సరం అయినందున ఉపాధి హామీ పథకంలో ఎంతో పురోగతి సాధించి ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ వ్యవస్థ 24వ స్థానం నుండి రెండో స్థానానికి చేరుకుంది. ఈ సందర్భంగా కూటమి నాయకులు కూనవరం మేజర్ పంచాయతీ సర్పంచ్ మల్లంపల్లి హేమంత్ గాంధీ, కొత్త పనులకు టెంకాయ కొట్టి ప్రారంభించారు. జనసేన మండల ప్రెసిడెంట్ దాసరి నరేంద్ర కుమార్ మాట్లాడుతూ కూనవరం, టేకుల బోరు గ్రామ ప్రజలు ఉపాధి హామీ పనులు చేయాలంటే వేరే ఊరు వెళ్ళవలసి వచ్చేది. దానికి కిరాయి కట్టించుకొని ఎన్నో ఇబ్బందులు పడవలసి వచ్చేది కాని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ సంవత్సర కాలంలో ఇక్కడే ఉన్న పాడైపోయిన అనేక రోడ్లను బాగు చేసే విధంగా పని కల్పించి, గోదావరి సమయంలో ఊరు దాటుటకు ఏనుగుల రోడ్డు కూడా బాగు చేయించి ఉంచడం జరిగింది. ఇకమీదట కూడా ఉపాధి శ్రామికులకు ఇబ్బంది కలగకుండా మన దగ్గర ఉన్న ఏమైనా పనులు ఉంటే ఉపాధి హామీ సిబ్బంది నీ సంప్రదించి చేపించు కోవాల్సిందిగా చెప్పారు. అలాగే ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ చేపించుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బందారు సాంబశివరావు, బిజెపి నాయకులు నోముల రామారావు,తెలుగుదేశం పార్టీ నాయకులు గడిపాటి ప్రసాద్, జనసేన పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ బుదుగుల బద్రి, నోముల సత్యనారాయణ, శ్రీరామ్, ఎఫ్ ఏ సత్యనారాయణ, ఉపాధి శ్రామికులు పాల్గొన్నారు.


## ఆప్కాబ్ చైర్మన్ గన్నికి శుభాకాంక్షలు తెలిపిన చింతమనేని, మండల టిడిపి అధ్యక్షుడు మాగంటి



**దెందులూరు జూన్ 11 నవభూమి :**జిల్లాలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి సంక్షేమం తెలుగుదేశం పార్టీ కూటమీ విజయవంతం అవ్వడానికి కీలక పాత్ర పోషించిన ఉంగుటూరు మాజీ శాసనసభ్యులు గన్ని వీరాంజనేయులుఆప్కాబ్ చైర్మన్ గా మరియు ఏలూరు డి సి సి బి చైర్మన్ గా ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు పదవి భాధ్యతలు చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు అన్నారు. భీమడోల్లోని గన్ని వీరాంజనేయులు గృహంలో మర్యాదపూర్వకంగా గన్ని వీరాంజనేయులను కలిసి అభినందనలు తెలియజేసిన దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, దెందులూరు మండల పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, గాలాయగూడెం సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు పూజారి వెంకటరత్నం నాయుడు, పూజారి శ్రీనివాసరావు, మండూరు సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు కొనకళ్ళ శివమణి గౌడ్, పెదవేగి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఈడుపుగంటి అనిల్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత తాతా సత్యనారాయణ, బీసీ సెల్ ఏలూరు జిల్లా అధ్యక్షులు ఇప్పిలి వెంకటేశ్వరరావు యాదవ్ పార్టీ నాయకులు ఉన్నారు.

## ఎకో సెన్సిటివ్ జోన్ల పేరుతో అటవీ అధికారులు జరిపే భూసేకరణను ఆపాలి

**పీసా కమిటీ అనుమతి లేకుండా చేసే తీర్మానాలను రద్దు చేయాలి**




**విఆర్పురం నవభూమి :**పాపికొండలు నేషనల్ పార్క్ పరిధిలో ఉన్నటువంటి సుమారు 44 ఆదివాసీ గ్రామాల పరిధిలోగల భూములను ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో ప్రజలు ఎవ్వరికి తెలియకుండా, పీసా కమిటీ తీర్మానాలు లేకుండా గ్రామసభల తీర్మానాల పేరుతో సంతకాలు సేకరణ చేయడాన్ని ఆదివాసి గిరిజన సంఘం తీవ్రంగా ఖండిస్తుంది. ఈ సందర్భంగా రేకపల్లిలో జరిగినటువంటి ఆదివాసి గిరిజన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు పూనెం ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్నటువంటి ఆదివాసీ గ్రామాలు మరియు ఆదివాసీలు సాగు చేసుకునే భూములను సైతం స్వాధీనం చేసుకునే కుట్రపూరిత విధానం దారుణమని అన్నారు. ప్రజలకు ఎటువంటి సమాచారం అందించకుండా అటవీ శాఖ అధికారులు కార్యదర్శుల ద్వారా సర్పంచుల ద్వారా తీర్మానం ఇవ్వమని ఒత్తిడి చేయడం సరైన విధానం కాదని అన్నారు. పోలవరం ప్రాజెక్టు పేరుతో ఆదివాసీ ప్రాంతాన్ని ఓ పక్క నుంచి ముంచి వేస్తూ మిగిలి ఉన్నటువంటి భూమిని,గ్రామాలను,పాపికొండల అభయారణ్యం సెన్సిటివ్ జోన్ పేరుతో భూములను సేకరించడం దుర్మార్గమని ఇటువంటి చర్యలు ఆదివాసీ జాతి మనుగడకే ప్రమాదమని, అటవీ హక్కుల చట్టం అమలులో ఉన్నప్పటికీ ఆదివాసీ సమాజంపై ఈ రకమైనటువంటి పరోక్షంగా జరిగే కుట్రపూరిత చర్యలు దారుణమని వాపోయారు. తక్షణమే సంబంధిత అధికారులు గ్రామ సభలు పెట్టి ఈ ఎకో సెన్సిటివ్ జోన్ పై ప్రజలకు పూర్తి వివరాలు తెలపాలని దొడ్డిదారిన తీర్మానాలు చేయించాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ఆదివాసీలను సమీకరించి భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు సోయం చిన్న బాబు, కారం సుందరయ్య, చిక్కాల.రామారావు, కారం.సత్తిబాబు, పోడియం. శ్రీరామ్మూర్తి, తుర్రం. బాబురావు,వేటగాని.సూరి, సారా.పాండురాజు, బీరబోయిన గౌతం తదితరులు పాల్గొన్నారు.

## కలపర్రు టోల్గేట్ వద్ద వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడుకు స్వాగతం పలికిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని



**దెందులూరు జూన్ 11 నవభూమి :**ఏరువాక పౌర్ణమి కార్యక్రమానికి దెందులూరు నియోజకవర్గం వస్తున్న ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు కు ఘన స్వాగతం లభించింది. దెందులూరు నియోజకవర్గం లో ఏరువాక కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చంనాయుడు కి పెదపాడు మండలం కలపర్రు టోల్గేట్ వద్ద దెందులూరు నియోజకవర్గ కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామ సీత, టిడిపి యువనేత గుత్తా అనిల్, మండల పార్టీ అధ్యక్షులు మారడాని రవి, దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, పెదవేగి మండల పార్టీ అధ్యక్షులు ఈడుపుగంటి అనిల్, మండూరు సాకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు కొనకళ్ల శివమణి గౌడ్, నాలుగు మండలాల టిడిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పి-4 పాలసీ

◆ ప్రతి ఇంటికి అభివృద్ధి-ప్రతి జీవితానికి ప్రగతి ◆ పి.4 కింద పేద గొర్రెల కాపరికి అండగా నిలిచిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ◆ రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు




**దెందులూరు,జూన్,11 నవభూమి :**పేదరిక నిర్మూలనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి-4 కార్యక్రమానికి వన్నెతెచ్చే విధంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నిలుస్తారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. బుధవారం దుగ్గిరాలలో పి-4 విధానం కింద దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి), స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కె. పట్టాభిల తో కలిసి దెందులూరుకు చెందిన పంది శ్రీను జీవనోపాధికి 100 గొర్రెలను మంత్రి అచ్చెన్నాయుడు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ 2047 నాటికి రాష్ట్రం అగ్రస్థానంలో ఉండాలనే లక్ష్యంతో రూపొందించిన పి-4 విధానం పేదరికంలో ఉన్న ప్రజల జీవన పరిస్థితులు మెరుగుపరచేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ దిశగా దెందులూరు నియోజకవర్గంలో స్వయంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పంది శ్రీను అనే వ్యక్తికి 100 గొర్రెలు అందజేసి వాటిని ఒక సంవత్సరంపాటు పెంచుకోవడం ద్వారా వాటి ద్వారా కలిగే సంతానాన్ని అతను ఉంచుకుని ఆతర్వాత తిరిగి ఆ 100 గొర్రెలను అందజేస్తే వాటిని మరో కుటుంబానికి అందించి వారి జీవన స్థితిని మెరుగుపరచేందుకు ఎమ్మెల్యే ప్రభాకర్ ఆలోచన ఆదర్శనీయమని మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో 500 జీవాలు పంది శ్రీను కలిగివుండి కొన్ని కారణాలవల్ల నష్టపోయాడన్నారు. ఈ దృష్ట్యా వారి జీవనానికి దోహదపడేందుకు సంవత్సర కాలంపాటు 100 గొర్రెలను పెంచుకొని తద్వారా ఉత్పత్తయ్యే గొర్రెపిల్లలను అతను పెంచుకని, ముందు ఇచ్చిన గొర్రెలను తిరిగి ఇచ్చే ఒప్పందాన్ని అమలు చేస్తున్నామన్నారు. తద్వారా వాటిని తిరిగి ఇతరులకు ఇవ్వాలనే ఆలోచన ఉందన్నారు. ఈ గొర్రెలన్నిటికి ఇన్సూరెన్స్ చేయించి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి), స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కె. పట్టాభి మాట్లాడుతూ స్థానికి భాగస్వామ్యం, స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు జరిగే విధంగా చూచుకోవడానికి, పేదరికం నిర్మూలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన పి-4 కార్యక్రమానికి దెందులూరు ఎమ్మెల్యే సరైన నిర్వచనంతో కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం అభినందనీయమన్నారు.

### ఐదేళ్ల విధ్వంసం నుంచి..

# అభివృద్ధి వైపునకు అడుగులేస్తున్నాం

◆ 2కోట్లతో నిర్మించిన రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ◆ ఈ ఏడాది కాలంలోనే ఏపీలో 36వేల కిలోమీటర్ల రోడ్లు వేశారు ◆ అనంతలో 30 కోట్లరూపాయలతో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాం





**అనంతపురం జూన్ 11 నవభూమి :**ఒక ఏడాది పాలనలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నామని..మరో 10 నుంచి 15ఏళ్ల పాటు అధికారం మాదేనని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలో సుమారు రెండు కోట్లతో నిర్మించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. 80 ఫీట్ రోడ్డు మార్గంలో కోటి రూపాయల జడ్పీ నిధులతో అయ్యప్ప స్వామి ఆలయం వరకు నూతన రోడ్డు ప్రారంభోత్సవం, రుద్రంపేట పంచాయతీలోని సవేరా ఆసుపత్రి వద్ద 50 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్డు, భైరవ నగర్ ఎక్స్ టెన్షన్ లో 50 లక్షలు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రోడ్డు నిర్మాణాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు ప్రజలు ఘన స్వాగతం పలికారు. రోడ్ల ప్రారంభోత్సవం అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం ఒక్క కిలోమీటర్ రోడ్డు కూడా వేయలేదన్నారు. అడుగడుగునా విధ్వంసం సృష్టించారన్నారు. బటన్ నొక్కి సంక్షేమ అందిస్తున్నామని ప్రజలను మభ్య పెట్టారన్నారు. ఈ ఏడాది కాలంలోనే 36 వేల కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు. ఒక అనంతపురం నగరంలోని ఇప్పటికే 30 కోట్ల రూపాయలతో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించమని దగ్గుపాటి అన్నారు. ఇంటింటికి కొళాయి కనెక్షన్లు అందిస్తున్నామని..అలాగే 16ఎం.ఎల్.డి. వాటర్ ప్లాంట్ నిర్మాణం పూర్తైందని..దాన్ని కూడా త్వరలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 50కోట్ల రూపాయల మున్సిపల్ నిధులతో రోడ్డు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. నగరంలో గత ఐదేళ్లలో పార్కులను అధ్వానంగా మార్చారని..వాటిని కూడా పూర్తిగా మార్చి వేస్తున్నామన్నారు. సూర్య ఘర్ పేరుతో సోలార్ పవర్ ఇంటింటికీ అందించే విధంగా అలాగే రైతులకు సోలార్ మోటర్లు అందించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవ తీసుకుంటున్నారన్నారు. ఇంకా నాలుగేళ్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయబోతున్నామని.. ఏపీని ప్రపంచ పటంలో రోల్ మోడల్ గా మారుస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు.

### మానవసేవే మాధవ సేవకు

# ప్రతిరూపం ఆర్డిటి సంస్థ

◆ కేంద్ర ప్రభుత్వంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పవన్ కళ్యాణ్ ఒత్తిడి తీసుకురావాలి :ఎఫ్సిఆర్ఏ రెన్యువల్ చేయాలి






**అనంతపురం జూన్ 11 నవభూమి బ్యూరో :**అనంతపురం మాజీ పార్లమెంట్ సభ్యులు,కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య ఆధ్వర్యంలో ఆర్.డి.టి సంస్థకు యఫ్.సి.ఆర్.ఏ పునరుద్ధరించాలని, "సేవ్ ఆర్.డి.టి" చేపట్టిన పాదయాత్రలో భాగంగా, 8వ రోజు కంబదూరు మండలంలోని రుద్రంపల్లి, తిమ్మాపురం గ్రామాలలో నిర్వహించిన పాదయాత్రలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ , మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజానాథ్ పాల్గొన్నారు. అందులో భాగంగా పెద్ద ఎత్తున సేవ్ ఆర్.డి.టి నినాదాలతో రుద్రంపల్లి నుండి మారు మోగింది. మాజీ ఎంపీ తలారి రంగయ్య పాదయాత్ర 100 కిలోమీటర్లు పూర్తి అయిన సందర్భంగా తిమ్మాపురం చెక్ పోస్టు వద్ద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాల నుంచి ఆర్డిటి సంస్థకు వచ్చే విదేశీ నిధులకు అనుమతి ఇవ్వకుండా ఎఫ్ సి ఆర్ ఏ రద్దు చేయడంతో ఆర్డిటి సంస్థ చేపట్టే కార్యక్రమాలకు ఆటంకం కలుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కలసి ఎన్డీఏ కూటమిలో భాగస్వాములుగా ఉన్నారని ఎఫ్ సి ఆర్ ఎ రెన్యువల్ చేయాలంటే అది వారితోనే సాధ్యమవుతుందని అన్నారు. కరువు జిల్లాలో ప్రభుత్వాలతో సమాంతరంగా ఆర్డిటి సంస్థ సంక్షేమ పథకాలు అందించడంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. మానవసేవే మాధవసేవ కు ప్రతిరూపం ఆర్డిటి సంస్థ అని పేర్కొన్నారు. అనంతపురం జిల్లాలోని కాకుండా కర్నూలు కడప చిత్తూర్ ,ప్రకాశం, నెల్లూరు మహబూబ్ నగర్, శ్రీశైలం, ఆంధ్రప్రదేశ్ జిల్లాలతో పాటు తెలంగాణ ప్రాంతంలో కూడా ఆర్డిటి సంస్థ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. దేశంలో భూకంపాలు, సునామి, ఇతర పకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఆ ప్రాంతాలకు ఆర్డిటి సంస్థ వారు వెళ్లి ఆ ప్రాంతాలలో నిరాశ్రయులైన ప్రజలకు గృహాలు నిర్మించడంతోపాటు వారికి ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు.అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ విన్సెంట్ ఫాథర్ అనంతపురము జిల్లాలో కరువు , పేదరిక నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. ముఖ్యంగా కళ్యాణ్ దుర్గం రాయదుర్గం ప్రాంతాల్లో తొలుత ఆర్డిటి సంస్థ సేవా కార్యక్రమాలు మొదలుపెట్టి జిల్లాలోని 63 మండలాల్లో విస్తరించడం జరిగిందన్నారు. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ ఆర్డిటి సంస్థ తొలుత జిల్లాలో వెనుకబడిన ప్రాంతాలైన కళ్యాణ్ దుర్గం, రాయదుర్గం నియోజవర్గాల్లో పేదలకు సంక్షేమ పథకాలు అందించడంతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించి గ్రామాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.అటువంటి ఆర్.డి.టి కి యఫ్.సి.ఆర్.ఎ ని రెన్యువల్ చేయనందువల్ల, సంస్థ ద్వారా విద్య, వైద్యం, మంచి నీటి పథకాల నిర్వహణ కష్టతరం అవుతుందని, దీని ద్వారా జిల్లా అభివృద్ధికి ఆటంకం అని తెలియజేస్తూ, కూటమి ప్రభుత్వం జిల్లాలో ఆర్.డి.టి సంస్థ చేసిన సేవలు గుర్తుపెట్టుకుని,యఫ్.సి.ఆర్.ఎ రూల్స్ సడలించి ఆర్.డి.టి సంస్థను, కాపాడే విధంగా కేంద్ర ప్రభుత్వం పై ఆంధ్రప్రదేశ్ నేతలు ఒత్తిడి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. గత వారం రోజుల నుంచి మాజీ ఎంపీ ఆర్ రంగయ్య ఆర్డిటి పరిరక్షణ కోసం పాదయాత్ర కళ్యాణ్ దుర్గం నియోజవర్గంలో సాగుతోంది. గత ఎనిమిది రోజులు నుంచి పాదయాత్ర చేస్తుండడంతో బుధవారం నాటికి 100 కిలోమీటర్లు పాదయాత్రను పూర్తి చేశారు. జూన్ 20 తేదీ నాటికి 209 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి చేసి చివరి రోజున కళ్యాణ్ దుర్గం నియోజకవర్గ కేంద్రంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయనున్నారు. గత 8 రోజుల నుంచి చేస్తున్న పాదయాత్రకు వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, మేధావులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మద్దతు ఇస్తున్నారు. పాదయాత్రలో రోజు వందలాది మంది ప్రజలు పాల్గొంటున్నారు. తలారి రంగయ్య పాదయాత్రకు పలువురు సంఘీభావం తెలుపుతున్నారు.ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉమామహేశ్వర నాయుడు తిప్పే స్వామి నియోజక వర్గ జెడ్.పి.టి.సి. లు, యం.పి.పి.లు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆర్డిటి సంస్థ లబ్ధిదారులు, ఎన్జీవో సంఘం నేతలు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే చింతమనేని





**దెందులూరు జూన్ 11 నవభూమి :**రాష్ట్రంలోని అత్యంత ప్రసిద్ధిగాంచిన పెదపాడు మండలం అప్పన్న వీడు లోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి సంక్షేమానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. బుధవారం దెందులూరు నియోజకవర్గం లోని హనుమాన్ జంక్షన్ లో శ్రీ అభయ ఆంజనేయస్వామి వారి దేవస్థానం వారు సుమారు రూ 29 లక్షల అంచనాతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ ను ప్రారంభించిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామ సీత, శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం కార్యనిర్వాహక అధికారి ఈవో పితాని తారకేశ్వరరావు, శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బొప్పన సుధాకర్, పెదపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరడాని రవి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ లతో కలిసి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ షాపింగ్ కాంప్లెక్స్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## దెందులూరులో ఏరువాక పౌర్ణమి దుక్కు దున్ని ప్రారంభించిన రైతులు





**దెందులూరు జూన్ 11 నవభూమి :**దెందులూరు మండలం దెందులూరు గ్రామంలో రైల్వే గేటు దగ్గరలో ఉన్నటువంటి పొలంలో రైతులందరూ కలిసి రామదండు ఆధ్వర్యంలో మీరపల రాజేష సుగ్గశెట్టి నూకరాజు,సంపంగి వేణుగోపాల తిలక్, కలపాల చంద్రశేఖర్ బుజ్జి దంపతులు , కొలుసు నాని. కొలుసు గణపతి.లూకాలాపు రామారావు తదితరులు అధిక సంఖ్యలో మహిళలు రైతులు పాల్గొని ఆ యొక్క పొలాలను వారి యొక్క పొలాలను ఏరువాక మొదటి యొక్క పంటకి మొదటి రోజుగా మరి దుక్కు దున్నడం అనేది ఆనవాయితీగా వస్తుంది. దాంతో ఎడ్లబండ్లతో మరి నాగలితో మరి దిక్కుతున్న పూజా కార్యక్రమాలను కూడా విజయవంతం చేశారు. వారి పాడిపంటలతో ఎక్కువ పంటలు పండి వారి కుటుంబాల ఆర్థికంగా అభివృద్ధి చెందాలని,ఆ యొక్క,దేవులను,శ్రీరామ దండును,అలాగే జై శ్రీరాములు వారిని శ్రీ వెంకటేశ్వర స్వామిని అందర్నీ కూడా కోరుకుంటున్నారు సూరిబాబు,కత్తిరిసుబ్బారావు లోకలాపు రామారావు సత్యనారాయణపురం రాంబాబు పసుపులేటి సత్యం రైతులు, మహిళలు రైతులు వచ్చి ఎడ్లబండ్లకు పూలమాల ధరించి పసుపు కుంకాలు పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టి హారతులు ఇచ్చి ఈ యొక్క ఏరువాక కార్యక్రమాన్ని ప్రారంభించారు దెందులూరు గ్రామంలో. సుమారు 30 జతల ఎడ్లబడులకు ఎంతో బ్రహ్మాండంగా ఈ యొక్క ఏరువాక పౌర్ణమి రోజు ఏరువాక కార్యక్రమం నిర్వహించారు దెందులూరు సత్యనారాయణపురం రైతులు పెద్ద ఎత్తున ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఘనంగా నాగవల్లి చక్రస్నానం పూర్ణాహుతి మహోత్సవం



**మాడుగుల జూన్ 12 నవభూమి :**మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక వేణుగోపాల స్వామి వారి ఆలయం లో జరుగుతున్న స్వామి వారి కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా బుధవారం రుక్మిణి సత్యభామ సహిత శ్రీ వేణుగోపాల స్వామి వారికి నాగవల్లి , పూర్ణాహుతి చక్రస్నానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భక్తులు అర్చకుని ఆశీర్వచనం తరువాత భక్తులందరూ చక్రస్నానం ఆచరించారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేడు వేణుగోపాలస్వామి వారికి పుష్పాంజలి



**మాడుగుల జూన్ 12 నవభూమి :**మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో పురాతనమైన శ్రీ వేణు గోపాలస్వామి వారి ఆలయం ధ్వజ స్తంభం నకు ప్రజలందరి సహకారంతో ఇత్తడి తొడుగు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు బుధవారం మాట్లాడుతూ స్వామి వారికి కళ్యాణోత్సవం పుష్పాంజలి సేవా కార్యక్రమాలు గురువారం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.కావున గ్రామం లోని భక్తులు స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.అలాగే అదే రోజు మధ్యాహ్నం 12 గంటలకు స్వామి వారి ఆలయం వద్ద అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ప్రజలందరూఈ అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.

# మోక్షంలేని నాడు-నేడు



**అనకాపల్లి-నవభూమి :** ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా జిల్లాలో గత వైసీపీ ప్రభుత్వం నాడు-నేడు కార్యక్రమం కింద చేపట్టిన పనులు అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. అప్పట్లో పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు గత ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. పాఠశాలలు బుధవారం పునఃప్రారంభం కానున్నాయి. స్కూళ్లు తెరిచేనాటికి అన్ని యాజమాన్యాల పరిధిలోని విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని విద్యా శాఖ, సమగ్ర శిక్ష అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. గత ప్రభుత్వ హయాంలో నాడు-నేడు కార్యక్రమం కింద ఎంపిక చేయని పాఠశాలల్లో భవనాలకు మరమ్మతులు, మౌలిక వసతుల కల్పన పనులకు అధికారులు ప్రాధాన్యం ఇచ్చారు. అయితే నాడు-నేడు కార్యక్రమం కింద ఎంపిక చేసిన పాఠశాలల్లో అసంపూర్తిగా ఉన్న వివిధ రకాల పనులు ఇప్పటికీ అలాగే దర్శనమిస్తున్నాయి. జిల్లాలో 2023-24 విద్యా సంవత్సరంలో 604 పాఠశాలల్లో నాడు-నేడు కింద రూ.250 కోట్ల అంచనా వ్యయంతో 988 పనులు చేపట్టారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో అదనపు గదులు, ప్రహరీ గోడలు, మరుగుదొడ్ల నిర్మాణం, ఇతర మౌలిక వసతుల కల్పన పనులు చేపట్టారు. వీటిలో సుమారు 60 శాతం పనులకు రూ.132 కోట్లు ఖర్చు చేశారు. అయితే చేసిన పనులకు కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు చెల్లించలేదు. ఫలితంగా గత ఏడాది సార్వత్రిక ఎన్నికల ముందు నాడు-నేడు కింద వివిధ దశల్లో ఉన్న పనులు నిలిచిపోయాయి.

# కొల్లేరు సంఘం నేత మోరు రామరాజును పరామర్శించిన పలువురు ప్రముఖులు



**దెందులూరు జూన్ 11 నవభూమి :** అనారోగ్యం నుంచి కోలుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న కొల్లేరు లంక గ్రామాలకు చెందిన ప్రముఖ నాయకులు మోరు రామరాజు ని పరామర్శించిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి ఘంటా పద్మశ్రీ ప్రసాద్ . చింతలపూడి నియోజకవర్గ నాయకులు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మాజీ చైర్మన్ కొక్కిరిగడ్డ జయరాజు మోరు రామరాజు ను పరామర్శించారు. ఆయన త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు."

# టిడిపి కార్యకర్త వెంకన్న బాబును పరామర్శించిన ఎమ్మెల్యే ఆనందరావు



**ఉప్పలగుప్తం (నవభూమి):** ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు యాక్సిడెంట్స్ ఒక కాలు కోల్పోయిన ఉప్పలగుప్తం మండలం ఉప్పలగుప్తం గ్రామ పంచాయతీ లో బడుగువారిపేట చెందిన మాకే వెంకటేశ్వరరావు దాసు తమ్ముడు మాకే వెంకన్న బాబు 36 ను ఇంటికి వెళ్ళి ఆరోగ్య యేగక్షేమలు అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పిన అమలాపురం నియోజకవర్గ శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు పెచ్చెట్టి చంద్రమౌళి .మాజీ ఎంపీపీ బోర్రా ఈశ్వరరావు . ఉప్పలగుప్తం సర్పంచ్ కడిమి చిన్నవరాజు. గ్రామ కమిటీ అధ్యక్షులు చిక్కం కాసుబాబు.రమణం మధు.వంగలపూడి నరసింహమూర్తి. గొల్లవిల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు చీకట్ల ఏసుబాబు.తదితరులు పాల్గొన్నారు

# గ్రౌండ్‌లో యోగాసానాలు చేస్తూ ఆకట్టుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

**అధికారులు, విద్యార్థులు, యువతతో కలిసి**

**యోగా చేసిన ఎమ్మెల్యే**

**యువత గంజాయి ఇతర డ్రగ్స్‌కు దూరంగా**


**ఉండాలని సూచన**






**అనంతపురం జూన్ 11 నవభూమి :** యోగాపై అందరికీ అవగాహన కల్పించేలా యోగాసానాలు వేశారు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్. వైద్య ఆరోగ్యశాఖ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్.ఎస్.బి.ఎన్ కళాశాలలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, యువత, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎమ్మెల్యే అందరితో కలిసి యోగాసనాలు వేసి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత గంజాయి, ఇతర డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో అలవాటు చేసుకోవాలని సూచించారు. సంపూర్ణ ఆరోగ్యం, మానసికోల్లాసం కోసం యోగా ఎంతో అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని సీఎం చంద్రబాబు యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు. ఈనెల 21న విశాఖలో జరిగే యోగాంధ్ర కార్యక్రమానికి ప్రధాని మోదీ వస్తున్నారని 3లక్షల మందితో యోగా చేసి ప్రపంచం మొత్తం వైజాగ్ వైపు చూసేలా చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఆర్డీటీలో కూడా ఈనెల 21న 5వేల మందితో యోగా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని యోగా ప్రాముఖ్యతను చాటి చెప్పాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# కల్వర్టుపై నుండి జారిపడి వ్యక్తి మృతి



**కోసిగి. జూన్11(నవభూమి)** కల్వర్టు పైనుండి జారిపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం నాడు కోసిగి మండలం ఐరన్ గల్లు, పెద్ద బొంపల్లి గ్రామాల మధ్యన రైల్వే ట్రాక్ సమీపంలో చోటుచేసుకుంది. వివరాలు పరిశీలిస్తే కర్నూల్ పట్టణం బుదవార్ పేటకు సంబంధించిన బీడికార్మికుడు జగ్గుల మద్దిలేటి(65) అనే వ్యక్తి ఈ నెల 8 తేదీ నపెన్షన్ నిమిత్తం కడపకు వెళ్లి 9 వ తేదీనా రైలులో తిరిగి వస్తూ గుత్తి లో దిగకుండా గుంతకల్లు లో దిగి పొరపాటు మంత్రాలయం వైపు రైలు ఎక్కి మంత్రాలయం లో దిగినట్లు సమాచారం.మృతుడికి మద్యం అలవాటు ఉండడంతో మద్యం మత్తులో రైల్వే ట్రాక్ వెంబడి ఐరన్ గల్లు వైపు నడుచుకుంటూ వెళ్లి అక్కడ ఒక కల్వర్టు పై పండుకొని ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందినట్లు తెలిసింది.విషయం తెలుసుకున్న పోలీసులు విచారిస్తున్నారు.

# భార్యపై పెట్రోల్ పోసి హత్య చేసిన భర్త అరెస్ట్

**◆ వివరాలు వెల్లడిరచిన బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు**




**బాపట్ల-నవభూమి :** బాపట్ల మండలం చెరువు జమ్ములపాలెం గ్రామంలో దాసరి సుభాషిణిపై పెట్రోల్ పోసి హత్య చేసిన ఘటనలో నిందితుడ్కెన మృతురాలి భర్త దాసరి హరీష్‌ను అరెస్టు చేసినట్లు బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు తెలిపారు. బుధవారం బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడిరచారు. మృతిరాలు దాసరి సుభాషిణితో 12 ఏళ్ల క్రితం హరీష్‌తో వివాహమైంది. వారికి పదేళ్ల తారక్ ఎనిమిదేళ్ల సాత్విక్ కుమారులు ఉన్నారు. హరీష్ ఆటో డ్రైవర్‌గా మృతురాలు సుభాషిణి కూలి పనులకు వెళుతూ చెరువు జమ్ములపాలెం ఆనంద నగర్ కాలనీలో జీవిస్తున్నారు. మృతురాలు సుభాషిణి పేరుపై ఇటీవల రేషన్ షాపు డీలర్‌షిప్ వచ్చింది. అయితే భర్త హరీష్ చాలాకాలంగా మృతురాలిని మానసికంగా ,శారీరకంగా హింసిస్తూ ఉండేవాడు. ఈనెల 8న మృతురాలు ఎవరితోనో ఫోన్లో మాట్లాడుతుందని ఆమె పట్ల ఇరుగు పొరుగు వారు చెడుగా చెబుతున్నారని భార్య సుభాషిణిని అనుమానించిన హరీష్ ఈ నెల 9న ఆమెతో గొడవపడ్డాడు. అనుమానమే పెనుభూతమై విచక్షణ కోల్పోయి మృగంలా మారి అప్పటికప్పుడు జమ్ములపాలెం పెట్రోల్ బంకు వద్ద పెట్రోల్ తెచ్చి మంచంపై పడుకున్న తన భార్యపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. స్థానికులు 108 ద్వారా బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి తరలిస్తుండగా మార్గమధ్యంలో సోమవారం సాయంత్రం సుభాషిణి మృతి చెందింది. మృతురాలి తల్లి గుజ్జర్లపూడి మేరిమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడు హరీష్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపుతున్నట్లు తెలిపారు. కేసును త్వరితగతిన చేధించిన సిబ్బందిని ఎస్పీ తుషార్‌డూడి అభినందించారు. ఈ సమావేశంలో రూరల్ సీఐ కే. శ్రీనివాసరావు, ఎస్సై ఐ .శ్రీనివాసులు పాల్గొన్నారు.

# అధైర్యపడొద్దు... నేను ఉన్నా

**◆ పీ4 కింద చీరాల యువకుడికి దత్తత తీసుకున్న డీఆర్డీఏ ◆ రూ.50 వేలు ఆర్థిక సాయం అందించిన జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి**



**బాపట్ల - నవభూమి :** అధైర్య పడోద్దు.. అండగా నేనుంటా అంటూ జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి యువకుడికి భరోసా ఇచ్చారు. భర్త వదిలుయటంతో భార్య గ్రామ సమాఖ్య సహాయకురాలుగా పని చేస్తూ తన ఒక్కగానొక్క కుమారుడే తన సర్వస్వం అనుకంది. ఎన్నో కలలు కని ముందుకు సాగుతున్న తరుణంలో అనారోగ్యం భారీన పడి మృత్యువు ఒడికి చేరుకుంది. దీంతో ఆ యువకుడి జీవతం అంధకారంగా అగమ్యగోచరంగా మారింది. ఈ తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పీ4 కార్యక్రమం ద్వారా దత్తత తీసుకుంది.%-% బాపట్ల జిల్లా చీరాల మండలం హస్తినాపురం గ్రామానికి చెందిన పముజుల వెంకటశిరీష గ్రామ సమాఖ్య సహాయకురాలుగా పని చేస్తూ జీవనం సాగిస్తుంది. భర్త వదిలేయడంతో కుమారుడే లోకమని భావించి అతని కోసం కొన్నేళ్లుగా ఒంటరి జీవితం కొనసాగిస్తోంది. ఇటీవల ఆమె అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఈమెకు ఒక్కడే అయి ఉన్న కుమారుడు పవన్ నిశ్చేస్తుడిగా మిగిలిపోయాడు. తల్లి మృతితో పవన్ ఏకాకిగా మిగిలాడు. పవన్ బాపట్లలోని ఓ ఇంజినీరింగ్ కాలేజీలో ఫోర్త్ ఇయర్ చదువుతున్నాడు. ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశించిన తన కలలన్నీ నిరాశలయ్యాయి. అలాంటి సమయంలో పవన్ కు డిఆర్డీఏ బాసటగా నిలిచింది. పవన్ ఉన్నత చదవులకోసం చేయూతనందించాలని నిర్ణయించింది. వెనువెంటనే పీ4 కింద దత్తతకు తీసుకుంది. చీరాలకు చెందిన గ్రామ సమాఖ్య సభ్యులంతా కలిసి అతనికి తమ వంతు సహాయంగా రూ.50 వేలను జిల్లా కలెక్టర్ వెంకటమురళి అందజేశారు. ఆర్థిక సాయం అందించిన కలెక్టర్...యువకుడు పవన్ గురించి తెలుసుకున్న కలెక్టర్ స్పందించారు. ఎప్పుడ్కెనా ఎటువంటి కష్టం వచ్చినా తనను కలవవచ్చని కలెక్టర్ వెంకటమురళి భరోసా ఇచ్చారు. జిల్లాలో మొట్ట మొదటి సారిగా యువకుడ్ని డిఆర్డీఏ దత్తతకు తీసుకోవడంపై డిఆర్డీఏ ప్రాజెక్ట్ డ్కెరెక్టర్ శ్రీనివాసరావును, సిబ్బందిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

## విద్యార్థులందరికి ఎటువంటి అసౌకర్యాలు

# లేకుండా అన్నివసతులు కల్పించాలి

**కలెక్టర్ మహేష్ కుమార్**



**అమలాపురం. మే11. (నవభూమి ప్రతినిధి):** విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థినీ విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం టానే లంక గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బా లికల గురుకుల పాఠశాలను ఆయన సందర్శించి ఇటీవల చేపట్టిన అభివృద్ధి మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల పర్యటనలో భాగంగా గురుకుల పాఠశాలను సందర్శించిన సమయం లో పలు పనులు చేపట్టాలని పంచాయతీరాజ్ ఇంజనీర్లను ఆదేశించడం జరిగిందన్నారు. ఆ మేరకు చేపట్టిన పనుల తీరును క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. పాఠశాల చుట్టూ తు ప్పలు జెసిబి సహాయంతో తొలగించే పనులు స్టీల్ లెటర్లతో నేమ్ బోర్డులు ఏర్పాటు కిచెన్లోని బియ్యం కూరగాయలు కడిగిన నీరు అక్కడి కక్కడే ఇంకి పోయేందుకు నిర్మించిన సంపులు పరిశీలించారు. కిచెను పాఠశాలలలో వా టి స్థానే కొత్త మోటార్లను ఏర్పాటు, అదేవిధంగా నూతనంగా ఏర్పాటు చేసిన మూడు ఇన్వర్ట ర్లను 15 సీసీ కెమెరాలను పరిశీలించారు లైట్లు ఫ్యాన్లు రిపేరు పనులను ఎలక్ట్రికల్ పంపింగ్ సెప్టిక్ ట్యాంక్ క్యాంపస్ పెయిం టింగ్, పెయింటింగ్ పై కొటే షన్లు రెండు ఆరో ప్లాంట్లో రిపేరు పనులను తరగతి గదులు మరుగుదొడ్లకు కొత్త తలుపులు దోమల మెస్సులు ఏర్పా టు పనులను ఆయన పరిశీలించారు. గురుకు లాలలో ప్రవేశించి విద్యాభ్యాసం చేసే బాలికలకు అన్ని వసతులు ఉండేలా ప్రిన్సిపల్ అధ్యాపకులు ఎప్పటి కప్పుడు పరివేక్షిస్తూ ఉం డాలన్నారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల సమస్యలపై ఆరా తీయగా ప్లే గ్రౌండ్ ఎత్తు చేయాలని ప్రిన్సిపల్ జిల్లా కలెక్టర్ వారిని కోరారు ప్లే గ్రౌండ్ ఎత్తు పనులను ఇంజనీర్ ద్వారా చేపడ తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచా యతీ రాజ్ ఏఈ రాంజీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గంగా భవాని తాసిల్దార్ సుబ్బలక్ష్మి రెవెన్యూ సిబ్బంది గురుకుల సిబ్బంది పాల్గొన్నారు.

# మహానాడులోనే మినీ మేనిఫెస్టో





**రాజమహేంద్రవరం-నవభూమి :** 2024 జూన్ 12.. ఉదయం 11.27 గంటలు.. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణం చేసి... వైసీపీ అస్తవ్యస్తం, అంధకారం చేసిన రాష్ట్రంలో తన అనుభవంతో వెలుగులు నింపడానికి అధి కార పగ్గాలు చేపట్టిన ఘడియలు. రాష్ట్రంలో నవశకం..జనం కళ్లలో ఆనందం పునః ప్రారం భమైన రోజు.. చెడు తాత్కాలికంగా విర్ర వీగవచ్చు గానీ అంతిమంగా మంచిదే పైచేయి అని మరోసారి చరిత్రలో నిలిచిన సాక్ష్యం. ఐదేళ్ల నరకం నుంచి రాష్ట్రం బయటపడే దిశగా 'చం ద్రూదయాని'కి అంకురార్పణ మన 'తూర్పు'లోనే జరగడం ఉమ్మడి తూర్పు ప్రజ లకు గర్వకారణం. దుష్టపాలనను అంత మొం దించడానికి పడిన ప్రతి అడుగునకు రాజమ హేంద్రవరం వేదికైంది. రాష్ట్ర చరిత్రను తిరగరా సిన అదృష్టం గోదావరి తీరం కీర్తి సిగలో మరో కలికితురాయిగా చేరింది. పడి లేచిన 'చంద్రా'నికి.. తోడున్న 'పవనా'నికి ఊతమై నిలిచింది. ముహూర్తం..మహానాడురాష్ట్రంలోని అసురపాలన అంతం కావడానికి మహానాడు రోజునే ముహూర్తం రాట పడిం ది.రాజమహేంద్రవరంలో 2023 మే నెల 27, 28న జరిగిన మహానాడు విజయవంత మైంది. భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ఆరు ప్రధాన హామీలను ప్రజలతో చంద్రన్న పం చుకున్నారు. మహిళలపై వరాల జల్లు కురి పించారు. ఆనాటి నుంచీ వైసీపీ వెన్నులో వణుకు మొదలైంది. అరచేతితో చంద్రూ దయాన్ని ఆపలేమనే నిజాన్ని మరిచి.. చివరికి చంద్రబాబును జైలుకు పంపించా రు. 'ప్రజలతో నేను.. నాతో ప్రజలు' అని గట్టిగా నమ్మే చంద్రబాబు జనం కోసం ఇబ్బ ందులను తట్టుకున్నారు. 2023 సెప్టెంబరు 14న చంద్రబాబును ములాఖత్‌లో కలిసి బయటకు వచ్చిన పవన్ కల్యాణ్ 'టీడీపీ- జనసేన' కలిసి నడుస్తాయని ప్రకటించారు. పొత్తు పొడిచిన తర్వాత..2023 అక్టోబరు 24 మూడో శుభపరి ణామా నికి గోదావరి తీరం వేదికైంది. రాష్ట్ర ప్రజల భవిత మళ్లీ గాడిలో పడే దిశగా రాజ కీ యంగా అత్యంత కీలకమైన సభ జరిగింది. టీడీపీ, జనసేన పార్టీల ఉమ్మడి కార్యాచరణ కమిటీ(జేఏసీ) సమావేశం ఇక్కడే నిర్వహిం చారు. ఆ సమావేశం సూపర్ సక్సెస్ అయ్యిం ది. న్యాయం కోరుతూ చంద్రబాబు సతీమణి భువనేశ్వరి 'సత్యమేవ జయతే' సభ నిర్వ హించారు. ఆ సభకు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆమెకు అండగా నిలిచారు. అప్పు డు కూడా వైసీపీ నాయకుల వెకిలి చేష్టలకు అడ్డు లేకుండా పోయింది. నిరంతర శ్రామికుడి కోసంఒక్క చాన్స్ అని గద్దెనెక్కి సాగించిన నియంతపాలన అంతానికి జనం ఎదురు చూస్తున్న తరుణంలో చంద్రబాబును జగన్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపింది. ఆ సమయంలో జగన్ పైశాచిక ఆనందం చిందులు వేసినా.. జనంలో మాత్రం ఆగ్రహం పెల్లుబి కింది. మహానాడు విజయం, టీడీపీతో పొత్తును పవన్ ప్రకటించడం, జేఏసీ భేటీ సక్సెస్.. ఇలా రాష్ట్రంలో మళ్లీ వెలుగులు నిండడానికి మంచి శకునాలే కనిపించినా నిరం తర శ్రామికుడి రాక కోసం జనం ఎదురు చూశారు. జైలు నుంచి విడుదలై వచ్చే ఘడియ కోసం అభిమానులు రోజులు లెక్క పెట్టుకున్నారు. 53 రోజుల అక్రమ కారాగార వాసం నుంచి మళ్లీ జనాల్లోకి వచ్చిన చంద్ర బాబు విజయవాడ వెళ్లే వరకూ కూడా అడు గడుగునా జనం నీరాజనం పట్టారు. ఆయన జైలు నుంచి సాయంత్రం విడుదలైతే విజయ వాడ చేరేసరికి మరుసటి రోజు తెల్లవారు జా ము అయిందంటే..ఆయనపై జనానికి ఉన్న నమ్మకానికి అంతకంటే రుజువేం కావాలి. మళ్లీ పుష్కరాలకు ఆయనే..గత పుష్కరాలకు చంద్రబాబు ఏకంగా 12 రోజులు ముఖ్యమంత్రి హోదాలో రాజమ హేంద్ర వరంలోనే బస చేశారు. కేబినెట్ సమా వేశం సైతం ఇక్కడే నిర్వహించారు. గోదావరి ఘాట్ల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు ఇచ్చా రు. దేశంలోనే పెద్దదైనా కోటిలింగాల ఘా ట్‌ను అప్పుడు నిర్మించుకున్నాం. ఆయనే స్వ యంగా లోటు పాట్లను తెలుసుకుని తక్షణ పరి ష్కారం చూపిస్తూ పుష్కరాలను ఔరా అని పించారు. బ్రిటిష్ వాళ్లు నాలుక తిరగక చారిత్రక నగ రానికి మార్చేసిన పేరును మళ్లీ తీసుకొచ్చారు. రాజమండ్రి పేరును రాజమహేంద్రవరంగా మార్పు చేస్తూ ఇక్కడే చంద్రబాబు ప్రకటన చేశారు. 2027లో మళ్లీ ఆయన చేతి తోనే పుష్కరాల క్రతువును గోదారమ్మ నిర్వ హించుకోనుంది. ఈ సారి మరింత ఘనంగా చేయాలనే తలంపుతో సీఎం చంద్రబాబు ఇప్పటి నుంచే కసరత్తు మొదలు పెట్టారు.

# బాపట్ల వ్యవసాయ కళాశాలలో రక్తదాన శిబిరం



**బాపట్ల - నవభూమి :** బాపట్ల వ్యవసాయ కళాశాలలో ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా కళాశాలలోని హెల్త్ క్లినిక్ వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు ఈ. ఈ కార్యక్రమం కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఏపీ.ఎస్.ఎ.సి.ఎస్ వారు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రసూన రాణి ముఖ్యఅతిథిగా పాల్గొని రక్తదానం యొక్క మహత్యాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రక్త కొరత వల్ల మన చుట్టూ ఎలాంటి ప్రాణ హాని కలగకుండా మేము అవిశ్రాంతంగా కృషి చేస్తామని కళాశాల సిబ్బంది విద్యార్థులు , వైద్య నిపుణులు అందరూ కలిసి ప్రమాణం చేశారు. మొదటిగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూన రాణి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమం డాక్టర్. ఎం. రాజేష్, ఎంబిబిఎస్ , ఎండి , వైద్య సిబ్బంది పర్యవేక్షణలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ఎం. రమాదేవి, డాక్టర్. సంధ్యా రాణి, డాక్టర్. జి. విజయ్ కుమార్, డాక్టర్.రవీంద్ర రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# సన్నపురెడ్డి సురేష్ రెడ్డిని సన్మానిస్తున్న జిట్టా




**బాపట్ల-నవభూమి :** ఏపీఎస్ఆర్టీసీ నెల్లూరు జోనల్ చైర్మన్ గా నియమితులైన సన్నపురెడ్డి సురేష్ రెడ్డి మొట్ట మొదటిసారిగా బాపట్లకి విచ్చేయడంతో బాపట్ల పటేల్ నగర్ లోని బిజెపి జిల్లా కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జిట్టా శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు.
అనంతరం బాపట్ల జిల్లాలో,బాపట్ల పరిసర ప్రాంతాల్లో ఆర్టీసీ ప్రయాణికులు సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. బాపట్ల డిపోలో 59 సర్వీస్ లు ఉండగా అవి ప్రస్తుతం 40 సర్వీసులకు కుదించడం జరిగిందని, కాలం చెల్లిన బస్సులతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారని, దూర ప్రాంత సర్వీస్ లైన బాపట్ల బెంగళూరుకు, బాపట్ల శంషాబాద్ కు ఏసీ బస్సులు కేటాయించాలని, అలాగే పుణ్యక్షేత్రం అయినా తిరుపతి, శ్రీశైలానికి, మంత్రాలయానికి, భద్రాచలానికి, అలాగే పర్యాటక పరంగా అభివృద్ధి చెందుతున్న బాపట్ల,సూర్యలంక కు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుండి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని జిట్టా శ్రీనివాసరావు జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డికి మెమోరండం అందజేశారు.

# సీసీ రోడ్డును అక్రమిస్తున్న కర్రల పొయ్యలను తొలగించడంలో విఫలమైన పంచాయితీ సిబ్బంది

**డ్రైనేజీ కాలువలో నీటిని అడ్డుకుంటున్న బండరాళ్లు**





**మాడుగుల జూన్ 12 నవభూమి :** మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో 16 వ వార్డు మోద మాంబా కాలనిలో సీసీ రోడ్డు పై కర్రల పొయ్యలను పెట్టి రోడ్డును అక్రమిస్తున్నారు. ఈ విషయం గురించి స్థానిక వార్డు మెంబర్ ఉప సర్పంచ్ జవ్వాది వరహాలు కి పిర్యాదు చేయగా ఆయన స్పందించి కర్రల పొయ్యలను రోడ్డు పై నుంచి తీయాలని ఆదేశించారు. ఆయన చెప్పిన కొన్ని రోజుల తర్వాత మరలా రోడ్డు పై కర్రల పొయ్యలను పెట్టడం ప్రారంభించారు. మరలా వార్డు మెంబర్ కు పిర్యాదు చేయగా ఆయన పంచాయితీ శానిటైజేషన్ ఇన్స్పెక్టర్ కు పిర్యాదు చేయమని చెప్పారు. ఆయనకు పిర్యాదు చేయగా వెంటనే స్పందించి రోడ్డు మీద కర్రల పొయ్యలను తీయాలని చెప్పారు. తీయకుంటే కర్రల పొయ్యలను తొలగించి పంచాయితీ ట్రాక్టర్ పై తీసుకుని వెళ్తామని హెచ్చరించారు. రెండు మూడు రోజులు చూసి మరల యధావిధిగా కర్రల పొయ్యలను వెలిగించడం మొదలుపెట్టారు. మరలా పంచాయితీ శానిటైజేషన్ ఇన్స్పెక్టర్ పిర్యాదు చేయగా ఆయన పట్టించుకోవడం లేదు. అలాగే డ్రైనేజీ కాలువ దాటడానికి కాలువలో అడ్డుగా బండరాళ్లు పెట్టడం వలన నీరు పేరుకుపోతుంది. ఈ నీరు పేరుకుపోవడం వలన మురికి గా మారి రోడ్డు పైకి వస్తుంది. నీరు పేరుకుపోవడం వలన దోమలు బెడద ఎక్కువయ్యి ఈ వర్షా కాలంలో మలేరియా డెంగ్యూ జ్వరాలు వచ్చే అవకాశం ఉంది. కావున పంచాయితీ సిబ్బంది స్పందించి సీసీ రోడ్డు ను ఆక్రమిస్తున్న కర్రల పొయ్యలను , కాలువలో అడ్డుగా ఉన్న బండరాళ్ల ను తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు.




## గ్రామ స్వరాజ్యమే లక్ష్యం

**కశింకోట–నవభూమి :** రాష్ట్రంలో ప్రతి పల్లెకూ గ్రామ స్వరాజ్యం తీసుకురావాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పలు వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నదని అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు మండలంలోని సోమవరం గ్రామంలో మంగళవారం 'పల్లె పిలుస్తోంది రా.. కదలి రా!' అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత తెల్లవారుజామున నాలుగు గంటలకు గ్రామానికి చేరుకున్న ఆయన ఐదు గంటల నుంచి ఆరున్నర గంటల వరకు స్థానికులతో కలిసి యోగా, ప్రాణాయామం, ధ్యానం, సూర్య నమస్కారాలు చేశారు. తరువాత ఎన్టీఆర్ కళ్యాణ మండపంలో గ్రామస్తులు, వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. వ్యవసాయ శాఖకు సంబంధించి కౌలు రైతులకు కార్డులు, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ యోజన, ప్రకృతి వ్యవసాయం, విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు పంపిణీ గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పనులు ఎంత మేరకు జరిగాయో ద్వామా అధికారులను అడిగారు. ఇంకా పశు సంవర్ధక, అటవీ శాఖలకు సంబంధించి పలు విషయాల గురించి ఆరా తీశారు. ప్రభుత్వ పథకాల కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సంబంధిత అధికారులు, సిబ్బంది గ్రామానికి వచ్చి అందించేలా చర్యలు తీసుకుంటున్నామని కొణతాల తెలిపారు. మధ్యాహ్నం తరువాత పొలాలకు వెళ్లి పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. సాయంత్రం గ్రామంలో మహిళలకు ఆటల పోటీలు, యువకులకు వాలీబాల్, షటిల్ పోటీలు నిర్వహించారు.

# పాలన.. పండుగ!

**రాజమహేంద్రవరం–నవభూమి :** దందాల్లేవు.. దౌర్జన్యాల్లేవు.. బెదిరింపుల్లేవు.. వేధింపుల్లేవు.. పథకాల్లో కోతల్లేవు.. మండు వేసవి లోనూ విద్యుత్ కోతల్లేవు.. పథకాలపై సొంత ప్రచార యావ లేదు.. ప్రతి దానికీ పార్టీల రంగు ల్లేవు.. ఒకటే లక్ష్యం.. ఒకటే గమ్యం.. ఐదేళ్ల విధ్వంసానికి గురైన జిల్లాను మళ్లీ నిలబెట్టాలి... అభివృద్ధిలో పరుగులు తీయించాలి.. సుపరి పాలనే లక్ష్యంగా.. ప్రజలకు సంక్షేమం అందించ డమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ ఏడాది పాలన సాగింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి జూన్ 12వ తేదీకి ఏడాది అవుతోంది. ఈ నేప థ్యంలో ఏడాది పాలన ఎలా సాగిందంటే దానిపై ప్రత్యేక కథనం..ప్రభుత్వం అంటే ఎలా ఉండాలి.. ప్రజలు మెచ్చేట్టుట్టు ఉండాలి.. భయపడేటట్టు కాదు..గత ప్రభుత్వంలో నోరెత్తితే ఏం జరుగుతుందో అనే భయం సాధారణ ప్రజానీకం నుంచి ఉద్యోగుల వరకూ ఉండేది.. నాటి ఐదేళ్ల నియంత పాలన సాగించిన ప్రజలు తమ ఓటు ద్వారా చెప్పాలనే చెప్పారు.. గోదావరి జిల్లాలో ఫ్యాన్‌కు రెక్కలు లేకుండా చేసేశారు. కూటమికి పట్టం కట్టారు.. ఈ ఏడాదిలో కూటమి ప్రభుత్వ పాలన ప్రజలు ఆశించినట్టుగానే ఉందనేది ఓటరు అభిప్రాయం.. ఎందుకంటే ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం గా ముందడగు వేస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదేళ్ల రహదారుల నరకానికి స్వస్తి చెప్పింది..అవ్వా తాతలకు ఆర్థిక భరోసా నిస్తూ పింఛన్ల పెంపు..రీసర్వే చిక్కులపై ప్రత్యేక దృష్టి.. మహిళామణులకు ఉచిత సిలిండర్లు.. రేషన్ బియ్యం మాఫియాపై ఉక్కుపాదం.. పేద లకు కడుపు నిండా భోజనం.. భవన నిర్మాణ దారు లకు ఉచిత ఇసుక.. మత్స్య కారులకు భరోసా.. విద్యార్థులకు కిట్లు.. ప్రసవా నంతరం బేబీ కిట్లు.. జీవనాడి పోలవరం ప్రాజెక్టు చకచక..ఇలా ఒకటేంటి ఒకపక్క అభివృద్ధి మరో పక్క సంక్షే మమే అజెండాగా సీఎం చంద్రబాబు ఏడాది పాలన సుపరిపాలన దిశగా అడుగులు వేసింది.రేషన్ మాఫియాపై ఉక్కుపాదం..వైసీపీ ఐదేళ్ల పాలనలో కాకినాడ కేంద్రంగా వందలకోట్ల రేషన్ బియ్యం మాఫియా నడి చింది.ప్రధానంగా వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో నాటి కాకినాడ సిటీ వైసీపీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి కుటుంబం, ఆయన అనుచరులు బియ్యాన్ని కనివినీ ఎరుగని రీతిలో బొక్కేశారు. నౌకల ద్వారా ఆఫ్రికా దేశాలకు అమ్మేసుకుని వేల కోట్లు గడించారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి, ఆయన ప్రధాన అనుచరుడు వినోద్ అగర్వాల్‌కు చెందిన రెండు కంపెనీలు వైసీపీ ఐదేళ్ల పాలనలో రూ.4,995 కోట్ల విలువైన 13.41లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం విదేశాలకు విక్రయించినట్టు సమాచా రం. కాకినాడ నుంచి పశ్చిమ ఆఫ్రికా దేశానికి స్టెల్లా నౌకలో రహస్యంగా ఎగుమతికి సిద్ధం చేసిన రేషన్ బియ్యం పట్టుబడ్డంతో ఈ స్మగ్లింగ్ వ్యవహారం అధికారికంగా బయటకు వచ్చింది. ఈ నేపథ్యంలో రేషన్ మాఫియాపై ప్రభుత్వం సిట్‌ను నియమించింది. మొత్తం రూ.84.87 కోట్ల విలువైన 22,947 మెట్రిక్ టన్నుల బియ్యం పట్టు బడిన 13 కేసులపై విచారణకు ఆదేశించడంతో రేషన్ మాఫియా వణికిపోయింది.గ్యాస్ కాదని తేల్చేశారు!మహిళలకు ఏటా మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందిస్తామన్న హామీ మేరకు సీఎం చంద్రబాబు ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 13 లక్షల గ్యా స్ కనెక్షన్లు ఉన్నాయి.తొలి విడత ఉచిత సిలిం డర్ కింద ఉమ్మడి జిల్లాలో 11.52 లక్షల మంది ఈ సదుపాయం వినియోగించుకోగా వీరికి రూ.95 కోట్లు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది. రెండో ఉచిత సిలిండర్ ఇప్పటికే 6.70 లక్షల మంది



తీసుకున్నారు.డబ్బులు జమవుతున్నాయి.డీఎస్సీ నిర్వహణ..నిరుద్యోగులకు ప్రభుత్వం వరం ప్రకటిం చిం ది.జగన్ ప్రభుత్వంలో నోటిఫికేషన్‌కు నోచుకోని డీఎస్సీని కూటమి అమలు చేసింది. గతేడాది ఏప్రిల్ 22న చంద్రబాబు జగ్గంపేట ఎన్నికల ప్రచార సభకు వచ్చినప్పుడు డీఎస్సీపై తొలి సంతకం చేసే పెన్ను ఇదేనంటూ హెలీ ప్యాడ్ వద్ద ఓ యువతి ఇచ్చిన పెన్నును ప్రజ లకు చూపించారు.దానికి తగ్గట్టుగా ఉమ్మడి జి ల్లాలో 1,278 ఖాళీలను భర్తీ చేయడానికి నోటిఫి కేషన్ వేసి పరీక్ష కూడా నిర్వహించారు.నేడు నాణ్యమైన సరుకు..వైసీపీ ఐదేళ్లలో మందుబాబులు నరకం చూ శా రు.అప్పట్లో మందు బాబులకు ప్రభుత్వ మద్యం దుకాణాల పేరుతో నాసిరకం మద్యం అంటగట్టి అప్పటి ప్రభుత్వ పెద్దలు వేలకోట్లు సంపాదిం చారు.కూటమి ప్రభుత్వం రాగానే మద్యం మాఫియాకు చెక్ పెట్టింది.ప్రైవేటు దుకాణాలకు అను మతిచ్చి నాణ్యమైన మద్యాన్ని తెచ్చింది.వచ్చిన వెంటనే.. దారి..చూపారు.వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజలు రహదా రులపై ప్రత్యక్ష నరకం చూశారు. ప్రతిపక్ష హెూ దాలో సమస్యలపై పోరాడిన కూటమి అధికారంలోకి రాగానే రహదారులపై గుం తలు పూడ్చడాన్ని ప్రాధాన్య ప్రాజెక్టుగా చేప ట్టింది. ఈ ఏడాది సంక్రాంతి నాటికి ఎక్కడా రహదారులపై గుంతలు ఉండకూదన్న సీఎం చంద్రబాబు ఆదే శాలతో జిల్లాలో సుమారు 400 కిలోమీటర్ల మేర గుంతలన్నీ పూడ్చారు. ఒకప్పుడు రాజానగరం–కాకినాడ ఏడీబీ రోడ్డు, వేమగిరి–సామర్లకోట రహదారులపై ప్రయాణించాలంటే నరకం. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వ చొరవతో ఈ రహదా రులన్నీ అద్దాలను తలపిస్తున్నాయి. కాకినాడ– రాజ మహేంద్రవరం కెనాల్ రోడ్డు అభివృద్ధికి రూ.160 కోట్ల వరకు వ్యయం కానుంది.గృహ'యోగమే' ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గత వైసీపీ ప్రభుత్వం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 3.06 లక్షల మందిని పేదల ఇళ్లస్థలాలకు అర్హులుగా గుర్తించింది.పేదల ఇళ్లస్థలాలకు అనువు కాని ప్రాంతాలను ఎంపిక చేసి ఇబ్బందులకు గురిచేసింది.కూటమి వచ్చాక ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా 32 వేల మంది పేదల దరఖాస్తు చేసుకున్నారు. పేదలు ఇల్లు కట్టుకుంటే ఉచితంగా ఇసుక అందిస్తున్నారు.పేదలకు పండగే...సీఎం చంద్రబాబు గద్దెనె క్కిన తర్వాత పింఛన్‌ను రూ.4వేలు చేశారు. తొలి నెల జూలై మాత్రం పాత ఏరి యర్స్ రూ.3 వేలు కలిపి రూ.7 వేలు చొప్పున అందించారు. జిల్లాలో 2.35 లక్షల మంది పింఛన్ దారులు ఒకటో తేదీనే నెలకు రూ.102 కోట్లు అందుకుంటున్నారు. మరో పక్క గత వైసీపీ ప్రభుత్వంలో మూసేసిన అన్న క్యాంటీన్లు మళ్లీ తెరుచుకున్నాయి. జిల్లా కేంద్రం రాజమహేంద్ర వరంలో మూడు, కొవ్వూరు, నిడదవోలులో ఒక్కొక్కటి చొప్పున తెరుచు కున్నాయి. అనపర్తి నియోజక వర్గ కేంద్రంలోనూ ఏర్పాటు చేశారు.

# రెవెన్యూలో బదిలీలు

**విశాఖపట్నం–నవభూమి :** ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో రెవెన్యూకు సంబంధించి 85 మందిని బదిలీ చేశారు. వీరిలో 12 మంది తహశీల్దార్లను సోమవారం రాత్రి బదిలీ చేయగా, 28 మంది డిప్యూటీ తహశీల్దార్లు, 26 మంది సీనియర్ అసిస్టెంట్లు, 14 మంది జూనియర్ అసిస్టెంట్లు, ఐదుగురు అటెండర్లకు స్థానచలనం కల్పిస్తూ అర్ధరాత్రి తరువాత ఉత్తర్వులు వెలువరించారు. పలువురిని విశాఖ జిల్లా నుంచి అనకాపల్లి, అల్లూరి జిల్లాలకు పంపగా, అల్లూరి, అనకాపల్లి నుంచి కొందరిని విశాఖకు బదిలీ చేశారు. అయితే విశాఖ కలెక్టరేట్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల్లో కొద్దిమందిని తప్ప మిగిలిన వారిని కదిలించలేదనే వాదన రెవెన్యూ ఉద్యోగుల్లో వినిపిస్తోంది. పలు కారణాలతో కొందరు బదిలీల నుంచి తప్పించుకున్నారని వ్యాఖ్యానిస్తున్నారు. ఇక పెందుర్తి తహశీల్దారుగా నియమితులైన అల్లూరి జిల్లా జీకే వీధి తహశాల్దార్ టి.రామకృష్ణపై పలు ఆరోపణలు ఉన్నాయని, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో రాజాం, వంగర, కొత్తూరు మండలాల్లో పనిచేసిన సమయంలో అక్రమాలకు పాల్పడడంతో ఆయన సస్పెండ్ అయ్యారని అంటున్నారు. అటువంటి అధికారిని పెందుర్తి తహశీల్దారుగా ఎలా నియమిస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు.ట్రెజరీ బదిలీల్లో ఒంటెత్తు పోకడలుజిల్లా ఖజానా కార్యాలయంలో ఐదారు రోజుల క్రితం జరిగిన బదిలీల్లో అక్రమాలు జరిగాయని 'ఆంధ్రజ్యోతి'లో కథనం రావడంతో అధికారులు స్పందించారు. బదిలీల కోసం ఏర్పాటైన కమిటీ సోమవారం రాత్రి చర్చించి ఉత్తర్వులను స్వల్పంగా సవరించింది. మొత్తం 34 మందిలో ఐదుగురి వ్యవహారంలో పొరపాట్లు సవరించామని ఇన్‌చార్జి డీటీవో గోవిందరావు తెలిపారు. అయితే కార్యాలయంలో భారీగా మామూళ్లు వసూలుచేసే ఉద్యోగిని వెనుకేసుకు వచ్చే ప్రయత్నం చేశారనే ఆరోపణలు ఉన్నాయి. కాగా అవుట్ సోర్సింగ్ కింద పనిచేసే డేటా ఎంట్రీ ఆపరేటర్లు, అటెండర్ల బదిలీలు వివాదాస్పదమయ్యాయి. డేటా ఎంట్రీ ఆపరేటర్లకు నెలకు రూ.16 వేలు, అటెండర్లకు రూ.12 వేలు ఇస్తున్నారు. అంత తక్కువ వేతనంతో పాడేరు, నర్సీసట్నం, ఎలమంచిలిలో ఎలా బతుకుతామని వారంతా ప్రశ్నిస్తున్నారు. దీనిపై ఇన్‌చార్జి డీటీవో గోవిందరావు మాట్లాడుతూ అవుట్ సోర్సింగ్ ఆపరేటర్లు, అటెండర్ల పోస్టులు పాడేరు, నర్సీపట్నం, ఎలమంచిలిలో ఉన్నాయని, అందుకే వారిని అక్కడకు పంపామన్నారు. అయితే పని ఒత్తిడి ఎక్కువగా ఉన్న విశాఖకు వారం, పది రోజుల తరువాత తీసుకువస్తామన్నారు.టీచర్ల బదిలీల కౌన్సెలింగ్ నేటికి వాయిదా,సాంకేతిక సమస్యతో సర్వర్ పనిచేయకపోవడమే కారణం సెకండరీగ్రేడ్ టీచర్ల (ఎస్జీటీ) బదిలీల కౌన్సెలింగ్‌కు సాంకేతిక సమస్య ఎదురైంది. రాష్ట్రస్థాయిలో పాఠశాల విద్యా శాఖ సర్వర్‌లో ఏర్పడిన ఇబ్బంది వల్ల కౌన్సెలింగ్ వాయిదా పడింది. ముందుగా అనుకున్న షెడ్యూల్ ప్రకారం మంగళవారం కౌన్సెలింగ్ ప్రారంభం కావాలి. ఐదారు రోజులు చేపట్టాల్సిన ఈ



ప్రక్రియకు సంబంధించి జడ్పీ సమావేశ మందిరాన్ని వేదికగా ఖరారు చేశారు. తొలిరోజు మధ్యాహ్నం ఒంటి గంటకు కౌన్సెలింగ్ ప్రారంభం అవుతుందని విద్యా శాఖ ప్రకటించింది. సీనియారిటీ జాబితా ప్రకారం ఒకటి నుంచి 500 నంబర్ వరకూ తొలిరోజు బదిలీలు చేపడతామని వెల్లడించడంతో ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి టీచర్లు హాజరయ్యారు. బదిలీలు మాన్యువల్‌గా చేపట్టాల్సి ఉన్నా సీనియారిటీ జాబితా ప్రదర్శన, ఆప్షన్స్ కోరుకున్న తరువాత వారి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. అందుకు సంబంధించిన సాఫ్ట్‌వేర్‌కు సాంకేతిక సమస్య వచ్చింది. దీంతో మధ్యాహ్నం నుంచి కౌన్సెలింగ్‌ను వాయిదా వేస్తూ వచ్చారు. సమస్య తొలగకపోవడంతో రాత్రి తొమ్మిది గంటల సమయంలో బదిలీ కౌన్సెలింగ్ బుధవారానికి వాయిదా వేస్తున్నట్టు విద్యా శాఖ ప్రకటించింది. అయితే బుధవారం ఒకటో నంబరు నుంచి 300 వరకూ మాత్రమే కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపింది. గురువారం నుంచి ఏ ర్యాంకు నుంచి ఏ ర్యాంకు వరకూ కౌన్సెలింగ్ నిర్వహించేదీ ప్రకటిస్తామని పేర్కొంది. కౌన్సెలింగ్‌కు మంగళవారం ఉదయం ఏజెన్సీ, మైదానం నుంచి వచ్చిన టీచర్లు గంటల తరబడి పడిగాపులు కాశారు. తీరా బుధవారానికి కౌన్సెలింగ్ వాయిదా వేస్తున్నట్టు అధికారులు ప్రకటించడంతో తిరిగి సొంతూళ్లకు వెళ్లడానికి రవాణా సదుపాయం లేకపోవడంతో నగరంలోనే బస చేయాల్సి వస్తోందని పలువురు టీచర్లు వాపోతున్నారు.ఐసీడీఎస్‌లో పలువురి బదిలీలుమహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలో 12 మంది సూపర్ వైజర్లు, ఇద్దరు సీడీపీవోలు, మరో ఇద్దరు సీనియర్ అసిస్టెంట్లకు బదిలీ అయ్యింది. ఒకేచోట ఐదేళ్లు సర్వీస్ పూర్తిచేసుకున్న ఉద్యోగులను బదిలీలు చేసినట్టు అధికారులు వెల్లడించారు.ఆర్డీ కార్యాలయ పరిధిలో 1,040 దరఖాస్తులువైద్య, ఆరోగ్య శాఖ ప్రాంతీయ కార్యాలయ పరిధిలో బదిలీలకు సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటివరకూ 27 కేడర్లకు చెందిన 1,040 మంది ఉద్యోగులు బదిలీల కోసం దరఖాస్తు చేసుకున్నారు. మంగళవారం, బుధవారాల్లో అభ్యంతరాలను అధికారులు స్వీకరిస్తున్నారు. మరో మూడు రోజుల్లో బదిలీల ప్రక్రియ ముగిస్తుందని అధికారులు వెల్లడించారు. ఐదేళ్లు సర్వీస్ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరినీ బదిలీ చేస్తున్నట్టు ఆర్డీ రాధారాణి వెల్లడించారు.

## సిసి రోడ్ ప్రారంభోత్సవంలో వేగేశన



**బాపట్ల – నవభూమి :** మండలం ఆసోదివారి పాలెం గ్రామపంచాయతీ హన్ మాన్ నగర్ లో సిసి రోడ్ ప్రారంభోత్సవం చేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ . ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సలీమా,ఎంపిడీఓ బాబురావు,ఈఒపి ఆర్.డి.శ్రీనివాసరావు, ఎఈ మోహన్ రావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కావూరి శ్రీనివాసరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోసిగిలో ఘనంగా ఏరువాక పౌర్ణమి





**కోసిగి.జూన్11(నవభూమి ):** మండల కేంద్రమైన కోసిగి తోపాటు, మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఏరువాక పౌర్ణమి (ఎద్దుల పండగ) బుధవారం నాడు కన్నుల పండుగగా జరిగింది. రైతులు అతిపెద్ద పండుగగా భావించే ఎద్దుల పండుగ సందర్భంగా రైతులు వారి, వారి ఎద్దులను రంగు రంగులతో అలంకరించి వాటికి పాద పూజలు చేసి మొక్కులు తీర్చుకోవడం జరిగింది.అలాగే సాయంత్రం వేళల్లో వేలాది మంది హర్ష ధ్వనులు మధ్య ఎద్దుల పారి వేతకార్యక్రమం అనగా కరి తెంచడం జరిగింది.కోసిగిలో మొదటిగా సిద్ధప్ప పాళ్యం గ్రామ చవిడిలోనూ, నడిమి పాళ్యంలోను కాడేపాళ్యం లోను ఎద్దుల పారివేత కార్యక్రమం నిర్వహించి కరి తెంచడం జరిగింది. అలాగే గెలుపొందిన ఎద్దులకు ఆయా రైతులు ఊరేగింపుగా పూలు చల్లుతూ ఇళ్లకు తీసుకెళ్లడం జరిగింది. అనంతరం కాడేపాళ్యంలోను మరియు కోసిగిలోని వివిధ ప్రాంతాల్లో ను రన్నింగ్ రేస్, గుండు ఎత్తడం లాంటి కార్యక్రమాలు నిర్వహించిన డం జరిగింది.గెలుపొందిన వారికి బహుమతులు కూడా అందజేశారు.అలాగే గురువారం జరుగనున్న కరి పండుగ సందర్భంగా కోసిగిలో వేలాది మంది ప్రజలు రైతులు యువతి ,యువకులు, పెళ్లయిన కొత్త జంటలు కొండపైకి ఎక్కి ప్రకృతి అందాలను తిలకించడం తోపాటు.కొండపై వెలసిన తిమ్మప్ప స్వామిని దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటారు.ఇందులో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సి ఐ మంజునాథ్ ఆధ్వర్యంలో ఎస్సై హనుమంత రెడ్డి గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## డిప్యూటీ హెల్త్ ఎడ్యు కేషన్ ఆఫీసర్లుగా హెూదా మార్పుపై అభినందించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి



**అనంతపురం జూన్ 11 నవభూమి :** అనంతపురం వైద్య ఆరోగ్యశాఖలో సుదీర్ఘకాలం పాటు క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించే వైద్య సిబ్బందికి నూతన వ్యాధులు ఇతర అంశాలపై అవగాహన కల్పిస్తూ సేవలందిస్తున్న హెల్త్ ఎడ్యుకేటర్ల క్యాడర్ ఉద్యోగులను ఇకపై డిప్యూటీ హెచ్ఎడ్యుకేషన్ ఆఫీసర్లుగా పేరు మార్పు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జిఓ జారీ చేసింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ హెల్త్యుకేటర్స్ సర్వీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నంతపురం జిల్లా అధ్యక్షులు సి.సుబ్రహ్మణ్యం, కార్యదర్శి యు. వెంకటరమణ, కోశాధికారి ఎన్. వేణుగోపాల్, మహమ్మద్ షఫీ, సహాయ అధ్యక్షులు మహాపర్వీన్, కే. లక్ష్మి నారాయణ, జె. సత్యనారాయణ, విజయభాస్కర్, సి.వెంకటేష్, విజయ భారతి, కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి నీ కలసి జి.ఓ కాపీ 64 ను అందచేయడంజరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జిల్లా లోని డిప్యూటీ హెచ్ఎడ్యుకేషన్ ఆఫీసర్లు కు అభినందించడం జరిగింది.

## వంతెన శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యేలు మాల కొండయ్య , వేగేశన

**బాపట్ల–నవభూమి :** బాపట్ల మండలం అడవిపల్లి పాలెం గ్రామంలో ఈపురుపాలెం స్ట్రెట్ కట్ డ్రైన్ మీద నూతనంగా నిర్మించబోయే వంతెనను చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య తో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సలీమా,ఎంపిడీఓ బాబురావు,ఈఒపి ఆర్.డి.శ్రీనివాసరావు,ఎఈ మోహన్ రావు మాజీ మండల పార్టీ అధ్యక్షులు కావూరి శ్రీనివాసరెడ్డి, గ్రామస్తులు, నాయకులు,అధికారులు పాల్గొన్నారు.



## నేడే తల్లికి వందనం పథకం శ్రీకారం

### ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం

### విద్యార్థి తల్లిదండ్రులు మొహంలో ఆనందం వెల్లువ



**మర్రిపాడు (నవభూమి ) :** కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న శుభ సందర్భంలో మహిళలు కానుక తల్లికి వందనం పథకం నేడే కూటమి ప్రభుత్వం అమలుకు శ్రీకారం చూడుతున్నారని ఖాదర్పూర్ టిడిపి నాయకులు అన్నవరపు శ్రీకాంత్ రెడ్డి నారాయణరెడ్డి ఓ ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారం రాకముందు మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ పథకాలు ఏవైతే చెప్పారు తూచా తప్పకుండా ఒక్కొక్కటిగా పెన్షన్ అయితేనేమి, అన్న క్యాంటీన్లు మెగా డీఎస్సీ,దీపం -2 చేసిన ఘనత రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని ఆయన అన్నారు అదేవిధంగా కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే ఒక్కొక్కరికి 15000 చొప్పున తల్లికి వందనం వస్తాయని అలాగే ఒకటో తరగతిలో అడ్మిషన్లు పొందే పిల్లలతో పాటు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు తల్లులు కు అమలు వర్తిస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## ఎమ్మెల్యేను కలిసిన శాప్ డైరెక్టర్ బొమ్మినేని శివ



**అనంతపురం. జూన్ 11 నవభూమి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాప్ డైరెక్టర్ గా ఎన్నికైన బొమ్మినేని శివ బుధవారం అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.శాప్ డైరెక్టర్ బొమ్మినేని శివ ని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితురాలికి ఆర్థిక సహాయం అందించిన జనసేన భోగినేని కాశీ రావు



**సీతారామపురం,, నవభూమి :** సీతారామపురంలోని రజక కాలనీకి చెందిన మాచర్ల వెంకటమ్మ అనే మహిళ సంవత్సరం నుండి బోన్ క్యాన్సర్ తో బాధపడుతున్నట్లు తెలుసుకున్న నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ మెంబర్, ఉదయగిరి నియోజకవర్గ జనసేన నాయకుడు భోగినేని కాశీ రావు ఆర్థిక సహకారంతో వాళ్ళ అమ్మ గారు జనసేన వీరమహిళ భోగినేని సులోచనమ్మ, జనసేన నాయకుడు భోగినేని కాశీ రత్తయ్య (గాంధీ) లు బాధితురాలికి బుధవారం 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా భోగినేని సులోచనమ్మ గారు మాట్లాడుతూ బోన్ క్యాన్సర్ తో బాధపడుతున్న మాచర్ల వెంకటమ్మ అనారోగ్య సమస్యను ఉదయగిరి %మీూా% కాకర్ల సురేష్ గారి దృష్టికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకువెళ్లి బాధితురాలని అన్ని విధాల ఆదుకునే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని భరోసా కల్పించారు. అత్యంత ఖర్చులతో కూడిన వైద్య చికిత్సలు చేయించుకోలేని పరిస్థితులలో ఉన్న బాదిత కుటుంబాన్ని ప్రతి ఒక్కరూ తమకు తోచినంత సహాయం చేసి ఆదుకోవాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా సహాయం చేయదలచిన వారు బాధితురాలి కుటుంబ సభ్యుడు పోట్టిపల్లి రాజేష్8978573417 నెంబర్‌ను సంప్రదించాలని 3476221 0027370, 003476 సహాయం చేసి బాధితురాలని ఆదుకోవాలని కోరారు.

## రక్త దానంపై అవగాహన కల్పిస్తూ బారీ ర్యాలీ

**అమలాపురం . మే 11(నవభూమి ప్రతినిధి) :** ఈనెల 14న ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని అమలాపురం లో ఏరియా ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారము బారీ ర్యాలీ నిర్వహించారు.ఈ నెల 14వరకు రక్త దానం యొక్క ప్రయోజనాలు అవగాహనకార్యక్రమాలు అమలాపురం ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్నారు.దీనిలో భాగంగా రక్తదాన అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ ఏరియా హాస్పిటల్ నుండి ప్రారంభించారు. మెయిన్ రోడ్ గుండా నల్లవంతెన వరకు కొనసాగింది. రక్తం ఇవ్వండి ఆశను పంచండి కలసి మనప్రాణాలను కాపాడుదాం అనే నినా దాలు చేపట్టారు. ర్యాలీలో అంబేద్కర్ కోనసీమ జిల్లా లెప్రసీ ఎయిడ్స్ అండ్ టీబీ ఆఫీసర్ డాక్టర్ భరతలక్ష్మి, ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె శంకర్రావు ఏరియా హాస్పిటల్ ఆర్ఎంవో డాక్టర్ అనూష ఏరియా హాస్పిటల్ బ్లడ్ సెంటర్ మెడికల్ . అధికారి డాక్టర్ పూల అన్నపూర్ణ బ్లడ్ సెంటర్ సిబ్బంది దొడ్డా కాశి యల్లమెల్లి రమణమూర్తి చొల్లంగి రాజశేఖర్, చిట్టిమేను కృష్ణ,ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యుడు వలవల శివరావు,ఆవుపాటి గోపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

